RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి68 పేజీలు 04 శుక్రవారం 22 ఆగస్టు 2025



## కేటీఆర్‌కు కిషన్‌రెడ్డి ఝలక్

మన సాక్షి గొంతుక డెస్క్ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు మాకు అవసర లేదని తేల్చేశారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఆయన మాటలపై బీఆర్ఎస్ షాకైంది.ఉప రాష్ట్రపతి ఎన్నికల ఇష్యూతో తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ–బీఆర్ఎస్–బీజేపీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ వ్యవహారంపై గురువారం మీడియాతో మాట్లాడారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. బీఆర్ఎస్‌కు అవసరమున్నప్పుడు ఒకలా.. లేనప్పుడు మరోలా మాట్లాడడం వారికి అలవాటన్నారు.కేటీఆర్‌ను సపోర్టు ఎవరు అడిగారని ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు అవసరమే లేదని తేల్చాశారు. కేంద్రం యూరియా ఇవ్వకుండా రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఇస్తున్నారా? అంటూ ప్రశ్నించారు.



## సినీ కార్మికుల వేతనాల పెంపునకు గ్రీన్ సిగ్నల్

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వ జోక్యంతో, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు చొరవతో ఇటు కార్మిక సంఘాలు, అటు నిర్మాతలు ఓ అవగాహనకు వచ్చారు. కార్మికశాఖ వద్ద చర్చలు ముగిసిన అనంతరం నిర్మాతలు, ఫెరేషన్ నాయకులు మీడియాతో మాట్లాడారు. ఇరు వర్గాల మధ్య చర్చిలు ఫలించాయని, శుక్రవారం నుంచే షూటింగ్స్ మొదలవుతాయని తెలిపారు.దిల్ రాజు మాట్లాడుతూ.. "18 రోజులుగా షూటింగ్స్ నిలిచిపోయాయి. ఫెడరేషన్, ప్రొడ్యూసర్స్ మధ్య ఉన్న సమస్యలకు ఫిల్మ్ ఛాంబర్ ద్వారా పరిష్కారం చూపాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉన్నతాధికారులు, ఎఫ్‌డీసీ, కార్మికశాఖకు సూచించారు. ఈ సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అటు ప్రొడ్యూసర్స్ ఇబ్బందులను ఫెడరేషన్ వాళ్లు, ఫెడరేషన్ సమస్యలను నిర్మాతలు అర్థం చేసుకున్నారు" అని దిల్ రాజు తెలిపారు.




## నేటి నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం నుంచి టీజీ ఐసెట్ -2025 కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు.ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం సర్టిఫికెట్ వెరిఫికేషన్ శుక్రవారం నుంచి వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ హెల్ప్‌లైన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.

## కేంద్రం మెడలు వంచి యూరియా తెస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా సరై రైతుల కోసం యూరియా తెస్తామని వ్యవసా య శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా రం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రాజెక్ట్ గేట్లు ఎ త్తుతాం, బటన్లు నొక్కుతామని సొల్లు మాటలు మాట్లాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.యూరియా కొరత తీవ్రత పై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు కూడా సోయి లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలో చా లా రాష్ట్రాల్లో యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తున్నారనే సంగతిని బిజెపి నేతలు గుర్తించాలని సూచించారు



## ప్రశ్నిస్తే కక్ష గట్టారు

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎసలో జరుగుతున్న వ్యవహారాలను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్ష గట్టారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆడబిడ్డగా పార్టీ మంచి కోరి రాసిన లేఖలను లీక్ చేసిన కుట్ర దారులెవరో బయట పెట్టాలని కోరినందుకు.. ఆ కుట్రదారులే వివిధ రూపాల్లో తనను వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

## జర్నలిస్టుల పక్షాన బీజేపీ



మన సాక్షి గొంతుక డెస్క్ జర్నలిస్టులు ఎవరూ బాధపడవద్దని సూచించారు. జర్నలిస్టులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపీనేనని బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా న్యాయ నిపుణులతో ముందుగానే చర్చించి జర్నలిస్టులందరికీ ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కకపోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవకాశవాద రాజకీయాలే కారణమని విమర్శించారు. ఓట్లపై ఉన్న శ్రద్ధ జర్నలిస్టులతో సహా పేదవర్గాలను ఆదుకోవడం లేదని దుయ్యబట్టారు. అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న బండి సంజయ్ కుమార్ జర్నలిస్టుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిన సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

మన సాక్షి గొంతుక
శుక్రవారం 22 ఆగస్టు 2025

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు చెల్లించకపోతే వాహనం సీజ్

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వ్యక్తిగత వాహనాలపై పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లు వాహనదారులు చెల్లించని పక్షంలో వాహనాన్ని సీజ్ చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు హెచ్చరించారు.ఈ పెండింగ్ చలాన్ల పై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరడా ఝులిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు,రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహనదారులు వాహనాలను నడుపతున్నారు.దీనితో పోలీసులు ట్రాఫిక్ నిబందనలు అతిక్రమించిన వాహనదారులపై ఆఫ్‌లైన్,ఆన్‌లైన్ విధానంలో పోలీసులు ట్రాఫిక్ జరిమానాలు విధించడం జరుగుతోంది.విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహనదారులు సకాలంలో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11,71,094 చలాన్లు పెండిరంగ్‌లో వుందగా,వీటి మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయల్లో మొత్తం వాహనదారులు చెల్లించాల్సి వుంది.ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు,కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్‌లో వున్నాయి.మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 2,01,451 చలాన్లు పెండింగ్ వున్నాయని ప్రసుత్తం జరిమానాలు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూటర్ డాటా బెస్‌లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.పెండింగ్ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసేందుకుగాను ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరుగుతుందని పోలీసుల తనిఖీ సమయాల్లో పెండిరగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు జమచేయాల్సి వుంటుందని.ఇకపై ఎవరైన పెండిరగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపై వస్తే ప్రస్తుతం నగరంలో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లెట్ రికగ్నైషన్ కెమెరాల అధారంగా వాహనదారుడు ప్రయాణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్‌లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు మీ వాహనాలను రొడ్డుపై నిలిపివేసి జరిమానాలు క్లియర్ చేయడం జరుగుతుందని లేని పక్షంలో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుందని,కావున వాహనదారులు తమ వాహనాలపై వున్న ట్రాఫిక్ జరిమానాలను త్వరితగతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు.

# మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి:మందమర్రి, ఆగస్టు 21. రానున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ... పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు.సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు.అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.... విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.




ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ శాంతి కమిటీ సమావేశం లో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు గనులు తీసుకురాకుండా.. గారడీ మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభు త్వ





మన //సాక్షి /గొంతుక//గోదావరిఖని//ప్రభుత్వంతీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వ ర్ వెల్లడించారు. బుధవారం తెలంగాణ భవన్లో జరిగి న టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం, ఆదాయ పన్ను రద్దు కో సం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని, కార్మిక సమ ల పరిష్కారం కోసం సింగరేణి భవన్ను ఎదుట నిరసన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపుని చ్చారు. సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి, బాల్క సుమన్, పుట్ట మధుకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, చిన్నయ్య, దివాకర్ రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, ఉపాధ్యక్షులు బడికల సంపత్ మంగీలాల్ తో పాటు 10 డివిజన్లో ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు అత్యధికంగా హాజరయ్యారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ను టీబీజీకేఎస్ కేంద్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్ను కున్నది. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సంఘం గౌరవాధ్యక్షుడుగా కొప్పుల ఈశ్వర్ పేరును ప్రతిపాదించగా నూనె కొమురయ్య, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,కాపు కృష్ణ బలపరిచారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా ఈశ్వరు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్, చల్ల రవీందర్ రెడ్డి, ఇందూరి సత్యనారాయణ, చిలకల పల్లి శ్రీనివాస్, అబ్దుల్ గని, బొడ్డు రమేష్ ముదంపల్లి రాజేశం, దూట శేషగిరి



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ:

మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నంచర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారుఈ సందర్భంగా కేఎం నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇళ్ల స్వప్నం నెరవేరుతుందని అన్నారు. లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని, దీని ద్వారా ప్రభుత్వం అందించే రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈసా బస్రావి, సోప్పరి హన్మంతు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వీరాజీ, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బి. కేశవులు, సీనియర్ నాయకులు బంటు నర్సింలు, బి. బాలయ్య, రాజు, లబ్ధిదారులైన బోయిని శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక.

మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ ఏరియా.నర మేధా. కగార్ కు వ్యతిరేకంగాఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక. ఈనెల.24-8-25.న. అంబేద్కర్ భవన్ లో ఉ.10 నుండి.. నిర్వహించే బహిరంగ సభకు. ప్రజలు ప్రజాస్వామ్యవాదులు. సబండవర్గాలు హాజరై కార్యక్రమంని విజయవంతం చేయాలని.. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ . ఏ ఐ ఎఫ్ టి యు టి. రత్న కుమార్ . వైస్ ప్రెసిడెంట్ ఏం .రాయమల్లు రైతు కూలి సంఘం (ఆర్ సి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వెల్తురు సదానందం. పిలుపునివ్వడం జరిగింది నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ ,పెసా తదితర ఆదివాసి చట్టాలు పరిరక్షించబడాలని, మావోయిస్టుల,పేరుతో ఆదివాసి జాతి హననానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజలు తరలిరావాలని ప్రధానంగా మధ్య భారతంలోగల దండకారణ్య ప్రాంతంలోనిఅపారమైన ఖనిజ సంపాదను ఆదాని. అంబానీలకు. బడా కార్పొరేట్ సంస్థలకు. అప్పనంగా దోచిపెట్టడం కోసం. మోడీ. అమిషాల. ప్రభుత్వం ఆదివాసీల హననానికి పాల్పడుతూ . ఆదివాసులకు అండగా ఉన్నా. మావోయిస్టు ఉద్యమకారులను. పట్టుకొని చిత్రహింసలు పెట్టి. ఎదురు కాల్పుల పేరట. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అతి కిరాతకంగా మావోయిస్టులను. అమాయకులైన ఆదివాసులను. కాల్చి చంపడం జరుగుతుందిప్రశ్నించే ఉద్యమకారులపై. పౌర హక్కుల సంఘాలపై. అక్రమ కేసులు బనాయిస్తూ. జైలు పాలు చేస్తున్నారు. మోడీ. అమిషా. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగాపోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీల ఉద్యమకారుల జీవించే హక్కును రక్షించుకోవాలని, బస్టర్ లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ బలగాల క్యాంపులను వెంటనే ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలను కొనసాగించాలని, తక్షణం కాల్పుల విరమణను ప్రకటించాలని, పోలీసు బలగాలను . వెనక్కి రప్పించాలని .భారత రాజ్యాంగంలొ ఆదివాసిలకు కల్పించబడిన హక్కులన్నింటినీ అమలు చేయాలని, 1996 పెసా చట్టం .2006 అటవీ హక్కుల చట్టం 5-6- షెడ్యూల్ లను.గ్రామ సభల తీర్మానాలను అమలు చేయాలని. నర మేధాని నిలిపివేసి. దేశంలో శాంతిని నెలకొల్పాలని. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింద



# మంచిర్యాల పట్టణంలో డ్రైనేజీ సమస్య ప్రజల్లో ఆందోళన

మన సాక్షి గొంతుక ప్రతినిధి :మంచిర్యాల ఆగస్టు 21.మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో వైభవం షాపింగ్ మాల్ ముందు ఉన్న డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారి రోడ్డుపై భయంకర స్థితిని సృష్టిస్తోంది.డ్రైనేజీపై వేసిన ఇనుప రాడ్ల జాలి పైకి లేచి రోడ్డుమీద (తేలిపోవడంతో) ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది.

దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతూఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది.వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## సిరి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి : రామకృష్ణాపూర్, ఆగస్టు 21.రామకృష్ణపూర్ మల్లికార్జున నగర్ కి చెందిన సంధ్య వేణి నాగమణి కి ఒక్కసారిగా హై బిపి వచ్చి మెదడులో నరం తెగి రక్తం గడ్డ కట్టడంతో వారు  కరీంనగర్ లోని కెల్విన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు సిరి ఫౌండేషన్ ను సంప్రదించగా వారు దాతల ద్వారా సేకరించిన 12,150 రూపాయలను సిరి ఫౌండేషన్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిస్సహాయ స్థితిలో ఉండి సహాయం కోసం ఎదురు చూసే ప్రతి ఒక్కరికి సిరి ఫౌండేషన్ అండగా నిలుస్తుంది అని అన్నారు. నేటి యువత సేవా కార్యక్రమలలో ముందుడాలని నాగమణి  చికిత్స కోసం విరాళాలు అంధిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ కార్య వర్గ సభ్యులు ఉప్పు శేఖర్, సంతోష్ కుమార్,స్థానిక నాయకులు అర్నె సతీష్, జీలకర మహేష్, సుధాకర్ పాల్గొన్నారు.




## దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబును పరామర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి : సిర్పూర్ కాగజ్ నగర్, ఆగస్టు 21.కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే  నివాసంలో నాలుగవ రోజు నిరాహార దీక్షను కొనసాగిస్తున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ని పరామర్శించి పూలమాల వేసి మద్దతు తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ  అంజిరెడ్డి చిన్నమైల్ .మద్దతు తెలిపి పరామర్శించిన వారిలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఎమ్మాజి, ముకేష్ గౌడ్, పులగం తిరుపతి ,ఆంజనేయులు, గోవర్ధన్, సంతోష్, శ్రీనివాస్, భాజపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



### వైయస్ ప్రభుత్వంలో... నిలిచిపోయిన..

## ఇళ్లను పూర్తి చేస్తాం కేఎల్ఆర్

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తలెత్తిన సమస్యలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి వివరించారు. కందుకూరు మండలం నుంచి పలువురు మహిళా లబ్ధిదారులు.. మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ లబ్ధిదారులు, అర్హులైన పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాల్లో ప్రజాప్రభుత్వంలో ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. గత వైఎస్ ప్రభుత్వంలో కట్టుకుని మధ్యలో ఆగిపోయిన ఇండ్లు, టెక్నికల్ ప్రాబ్లమ్స్ తో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఆగిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను కిచ్చెన్న కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇళ్లకు నోచుకోలేదని వాపోయారు. ఆగిన బిల్లులను వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కేఎల్ఆర్ హామీ ఇచ్చినట్లు ఇందిరమ్మ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.



## సామాజిక సంఘ సంస్కర్త సుదర్శన్ రెడ్డి

( మన సాక్షి గొంతుక  ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మాలగూడ ఆకుల మైలారం గ్రామస్తులతో కేఎల్ఆర్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాత్రమే కాకుండా... సంఘ సంస్కర్త, దేశానికి సేవ చేసే సామాజికవేత్తగా... సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్. బి. సుదర్శన్ రెడ్డి ని చూడాలని అన్ని పార్టీలకు కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి – విజ్ఞప్తి చేశారు.ఇవాళ యూపీఏ అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేశారు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి  పుట్టిన స్వగ్రామం ఆకులమైలారంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులతో మాట్లాడారు.భారత రెండో అత్యున్నత ఉపరాష్ట్రపతి పదవికి ఆకులమైలారం గ్రామం నుంచి రైతుబిడ్డ నామినేషన్ దాఖలు చేయటం ఈ ప్రాంత అదృష్టమన్నారు లక్ష్మారెడ్డి.తెలుగు రాష్ట్రాల ఎంపీలు తప్పకుండా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆకులమైలారం గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ నాయకులను పరామర్శించిన

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్‌నగర్. మన సాక్షి గొంతుక:కేశంపేట మండలంలో బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలకు గురైన తొమ్మిది రేకుల గ్రామ కమిటీ అధ్యక్షుడు గోష్క నర్సింహ, నాగిళ్ల బాలరాజ్, లేమామిడి మాజీ ఉపసర్పంచ్ మన్మథ రెడ్డి, యండి బషీర్లను వారి స్వగృహాలలో కలసి మనోధైర్యం కల్పించారు.అలాగే కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుడుగు బాలయ్య, లేమామిడి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మమ్మలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకుల చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ"బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యవసర వైద్య అవసరాల కోసం సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ వంటి పథకాల సేవలను తప్పక వినియోగించుకోవాలి" అని సూచించారు.కార్యక్రమంలో మాజీ కేశంపేట వైస్ ఎంపిపి సురేందర్, మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి, తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ రాం రెడ్డి, లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంచందర్, పోమాల్‌పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, లింగందన మాజీ సర్పంచ్ మధుసూదన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ గుప్తతో పాటు నాయకులు నాగరాజు, నాగిళ్ల వెంకటేష్, రామస్వామి, తిరుపతి రెడ్డి, జగన్ రెడ్డి, కృష్ణ, ఆంజనేయులు, యాదయ్య గౌడ్, మల్లేష్, అమరేందర్ రెడ్డి, ఫైజాన్, తలసాని ప్రవీణ్ రెడ్డి, రామాంజన్, రజినీకాంత్ గౌడ్, మురళి, నాగరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి



స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, ఆగస్టు 21, (మనసాక్షి గొంతుక): ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు పిలుపునిచ్చారు. గురువారం చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామంలో ఏర్పాటుచేసిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో శ్రీధర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తల సైనికులవలె పనిచేయాలని సూచించారు. నిబద్ధతతో పనిచేస్తూ ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఊరడి రాజు, రాజేష్ నాయక్, గడ్డమీది సురేష్, నీలం యువరాజ్, ఇల్లందుల విజయ్, ఇసురం రాజు, మరియు వివిధ మండలాల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



### అధ్యక్ష కార్యదర్శిగా ఆడపు కృష్ణకుమార్, కొండ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి : రామకృష్ణాపూర్, ఆగస్టు 21.రామకృష్ణాపూర్ పట్టణంలోని బిజోన్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం శ్రీలక్ష్మి గణేష్ మండపం లో వర్తక సంఘం సభ్యులు గురువారం ఎన్నుకున్నారు.నూతన  అధ్యక్షునిగా ఆడేపు కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండ కుమార్, కోశాధికారి ఎముల దేవేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి గోక శ్రీనివాస్, ప్రచార ప్రతినిధిగా పరికిపండ్ల రాజు, గౌరవ అధ్యక్షులుగా పాలకుర్తి గంగాజలం,గౌరవ సలహాదారులుగా ఆడెపు లక్ష్మణ్, వెంగళదాసు సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్,ఆడెపు తిరుపతి, ఉపాధ్యక్షులుగా గుండా రమేష్, కేతుపల్లి నారాయణరెడ్డి, కొక్కుల సతీష్, గడ్డం శ్రీనివాస్, బండి మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ... వర్తక సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని,వర్తక సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 21, (మనసాక్షి గొంతుక): డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జనగామలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. ప్రతి ఇండిపెండెంట్ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు సబ్సిడీ రుణం ఇవ్వాలని పేరున్నారు. డిజిటల్ మీడియా సమస్యలను పరిష్కరించాలంటూ ప్రజాభవన్ లో ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. హక్కుల సాధనలో భాగంగా త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. సోషల్ మీడియాను రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్థం కోసం వాడుకుంటూ నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను అనవసరంగా టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజేంద్రప్రసాద్ సమక్షంలో  బైరబోయిన వెంకన్నను రాష్ట్ర ఉపాధ్యక్షులు, డిఏంజేయు జనగామ జిల్లా అధ్యక్షులుగా ఎడమ శంకర్, ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ప్రధాన కార్యదర్శిగా బత్తిని అశోక్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యుగేందర్ తలసిలా, సీనియర్ జర్నలిస్టు సాధం రాజయ్య, షాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుముస్తాబాద్ మండలంలోని సేవాలాల్ తండా గ్రామంలో బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న వేములవాడ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది.బితీజ్ ఉత్సవాల్లో భాగంగా సేవలాల్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సంప్రదాయకంగా  తలపై గోధుమల మొలకల బుట్ట పెట్టిన బంజారా మహిళలు ..అనంతరం బంజారా మహిళలతో కలిసి నృత్యం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మాజీ ఎంపీటీసీలు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు  ప్రజలు తదితరులు పాల్గొన్నారుబి



బాలాజీ వెంకటేశ్వర స్వామి కమిటీ చైర్మన్ గా

# ప్రమాణస్వీకారం

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ నగర పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ గా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చేతుల మీదుగా.. ఆలయ కమిటీ అధ్యక్షునిగా కళ్లెం నరేష్ గౌడ్,ని ఆలయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమిటీ మెంబర్స్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# యూరియా పై రాజకీయాలు మానుకో



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముస్తాబాద్ మండల కేంద్రంలో ముస్తాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు రైతులు యూరియా గురించి అడగడంతో వారికి సమాధానం చెప్పి అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు హాట్ కామెంట్స్ చేశారు కేటీఆర్ యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రాష్ట్రానికి పంపిస్తారని నీకు తెలియదా తెలంగాణలో ఉన్న ప్రతి రైతాంగానికి తెలుసు యూరియా కొరత బిజెపి వల్లే ఉంది అని ఇంగిత జ్ఞానం లేకుండా ప్రభుత్వంపై అబాండాలు వేస్తూ పబ్బం గడుపుకు%శీ%టున్నావా అన్నారుఢిల్లీలో చీకటి ఒప్పందాలకు అర్ధరాత్రిలు బిజెపి నేతల చుట్టూ తిరగడం తెలుసు కానీ బిజెపి నేతలను యూరియా గురించి ప్రశ్నించే అడిగే దమ్ము లేదా?ఈ ఖరీఫ్ సీజన్ కు తెలంగాణ కు 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమంటే ఈ ఆగస్టు వరకు మనకు 8.30 లక్షల మెట్రిక్ టన్నులు రావాలి కానీ ఇప్పటికీ మన తెలంగాణకు వచ్చింది కేవలం 5.42 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇప్పటికే లోటు 2.88 లక్షల కోట్ల లోటు ఉన్నది ఈ లెక్కలన్నీ తెలియకుండా బిజెపి అధ్యక్షుడు ఇష్టారీతిన మాట్లాడడం సబబు కాదు అన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మాజీ ఎంపీటీసీలు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారుబి

## ముస్సిపల్ అధికారులతో చర్చించిన జగిత్యాల
# ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)ఎమ్మెల్యే నివాసంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి జగిత్యాల పట్టణానికి మంజూరు చేసిన రూ. 50 కోట్లు, జగిత్యాలలో విలీనం చేసిన ప్రాంతాలకు కేటాయించిన రూ.20 కోట్ల ప్రతిపాదనలపై చర్చించి సూచనలు చేశారని తెలిపారు.జగిత్యాల పట్టణంలో ముఖ్యమైన డ్రైనేజీలు గంజ్ నాల, ధర్మపురి రోడ్డు అన్నపూర్ణ నుండి సుమంగళి గార్డెన్స్, చింతకుంట డ్రైనేజీలు నిర్మాణం,టి ఆర్ నగర్ హౌసింగ్ బోర్డు చింతకుంట నూకపల్లి పార్కులలో క్రీడా స్థలాల ఏర్పాటు, స్థలాన్ని బట్టి ఓపెన్ జిమ్ లు, వాలీబాల్ బాస్కెట్బాల్, టెన్నికాయిట్, కోర్టు ల ఏర్పాటు, ఎక్కడైతే ప్రజలు చాలా సంవత్సరాలుగా ఉంటున్నారో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ప్రజలకు అత్యవసరమైన పనుల ఎంపిక పై దృష్టి పెట్టాలని అన్నారు.



## ఏ ఎస్సైగా పదోన్నతి పొందిన రాజశ్రీకి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)కోరుట్ల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన రాజశ్రీని ,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, ఏఎస్సై పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు.పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.



## వెండికొండ సిద్దేశ్వరాలయంలో
# రుద్రాభిషేకం

మన సాక్షి గొంతుక. శంషాబాద్రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పురాతన శ్రీ వెండికొండ సిద్దేశ్వర ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించి రుద్రాభిషేకం చేసి, పరమశివుడికి నైవేద్యం సమర్పించారు.అనంతరం అర్చకులు ప్రవీణ్ కుమార్, ఇతర అర్చకులు శేఖర్ యాదవ్ కుటుంబానికి ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాస శివరాత్రి రోజున కుటుంబంతో కలిసి పరమశివుడి దర్శనం చేసుకోవడం తనకు అదృష్టంగా భావిస్తున్నట్లు శేఖర్ యాదవ్ తెలిపారు.

# శరవేగంగా పోచమ్మ దేవాలయ నిర్మాణం



మన సాక్షి గొంతుక:శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాపుగడ్డ ప్రాంతంలో పోచమ్మ దేవాలయ నిర్మాణం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భక్తులకు ఆలయం అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ రాజకీయ నాయకుడు చక్రధర్ రెడ్డి ఈ పనులను ప్రారంభించారు.గురువారం శుభ ముహూర్తంలో చక్రధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషన్ అకాడమీ బోర్డు సభ్యుడిగా ఎన్నికైన కుచిరెడ్డి శంకర్ రెడ్డి సమక్షంలో ఆలయ గడపను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ, "దేవాలయ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఆలయం పూర్తిగా నిర్మాణం పూర్తై భక్తులందరికీ అందుబాటులోకి రానుంది" అని తెలిపారు.



## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆశీస్సులు తీసుకున్న పల్లకొండ రాజమణి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఓరుగల్లు ముద్దుబిడ్డ..పేద ప్రజల ఆశాజ్యోతి కిరణం..మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆశీస్సులను పల్లకొండ రాజమణి జన్మదినం సందర్భంగా నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతుల నాయకత్వంలో ఆశీర్వాదం తీసుకున్నారు.గురువారం కొండా దంపతుల నివాసంలో నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతుల నేతృత్వంలో పల్లకొండ రాజమణి కొండా మురళీధర్ రావును తన జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఓపిక ఉన్నంతవరకు కాదు..ఊపిరి ఉన్నంతవరకు కొండా దంపతులతోనే నిత్యం నా ప్రయాణమంటూ ఈ సందర్భంగా నారగోని స్వప్న మురళీ గౌడ్ దంపతులు తెలపడం గమనార్హం.

## నిడదవెల్లి పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తా
# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



మన సాక్షి గొంతుక షాద్ నగర్ : నిడదవెల్లి గ్రామ పాఠశాలలో టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల విజ్ఞప్తిపై ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా తన సొంత నిధులతోనే టాయిలెట్స్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులు ఆరోగ్యకర వాతావరణంలో విద్యాభ్యాసం చేయడం అత్యంత అవసరమని, అందుకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటులో తన వంతు సహాయం అందిస్తానని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తు బలపడాలంటే పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉండాలని, ఎలాంటి సమస్యలైనా యాజమాన్యం నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎమ్మెల్సీ హామీతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది టి.ఎస్ జే.యూ

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్(ఎస్ యు జె ఐ)అని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు అన్నారు.కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్ట్ ల పక్షాన టి ఎస్ జే యూ పోరడుతుందని స్పష్టం చేశారు.ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేటు,కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించిన ఘనత మాదే అన్నారు.జర్నలిస్ట్ ల భద్రత దృష్ట్యా ఏ యూనియన్ చేయని విధంగా టి ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం,ప్రధానం కార్యదర్శి తోకల అనిల్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ల సూచనతో యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు రూ.5 లక్షల ప్రమా భీమా కల్పించిన ఏకైక యూనియన్ మాదే అన్నారు.అంతే కాకుండా టి ఎస్ జెయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదార్థాల నియంత్రణపై విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కొన్ని యూనియన్లు మా యూనియన్ సభ్యులను మభ్యపెడుతూ తమ యూనియన్లో చేర్చుకుంటున్నట్లు తెలుస్తుంది.ఆ యూనియన్ నేతలు ఇప్పటివరకు జర్నలిస్టులకు ఏం చేశారో చెప్పాకే జర్నలిస్ట్ లు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.మా యూనియన్ ఎప్పుడు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని జర్నలిస్టులు మిత్రులకు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు..జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్,జిల్లాప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్సంయుక్త కార్యదర్శి కడపక రవి,బోళ్లపల్లి జగన్ గౌడ్,మారపల్లి చంద్రమౌళి,దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# వినాయక మండపాలకు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరి




మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 21. ఏంతో భక్తి శ్రద్ధలతో ఈ నెలలో 27న వినాయక చవితి పండగను పురస్కరించుకొని నవరాత్రుల సంబంధించి ఏర్పాటు చేయబోయే మండపాల నిర్వాహకులు తప్పని సరిగా ఆన్ లైన్ అనుమతులు పొందాలని రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయబోయే గణపతి మండపాలకు పూర్తి వివరాలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేయబడిన వివరాలను పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద డీజే సౌండ్స్ కి అనుమతి లేదని రాత్రి పది తర్వాత మైక్ లను బందు చేయాలని, మండపాలవద్ద రాత్రి పూట తప్పకుండా ఇద్దరు నిర్వాహకులు ఉండాలన్నారు.గణపతి నవరాత్రులు శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని,పట్టణ ప్రజలు,నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఆన్లైన్ గేమ్ బెట్టింగ్ ఆప్ లను నిషేధించడాన్ని పార్లమెంట్లో చట్టం చేయడం హర్షణీయం







మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్ గేమ్, బెట్టింగ్ అప్లను చట్టాన్ని బిల్లును పార్లమెంట్లోకి తీసుకురావడంలో పార్లమెంట్లో ప్రవేశపెట్టడం, పార్లమెంట్లో చట్టంగా రూపొందించినందుకు బిల్లుకు ఆమోదం తెలిపిన పార్లమెంటు సభ్యులందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. దేశంలో యువత యువతని కాకుండా మహిళలు యువత, యువకులు ,విద్యార్థులు అన్ని వర్గాల వారు కూడా ఈ ఆన్లైన్ లో ఆన్లైన్ బెట్టింగ్ లాడుతూ లక్షల కోట్లను పోగొట్టుకుని సంసారం నాశనం చేసుకుని చాలా మంది ప్రాణం మీదికి తెచ్చుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు.ఈ అలవాట్లు సమాజాన్ని నాశనం చేస్తుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కొంచెం ఆలస్యమైనా ఇంత మంచి ఆలోచన, మంచి నిర్ణయం చేసి పార్లమెంట్లో చట్టం తేవడం ద్వారా దేశ ప్రజలను రక్షించినందుకు ప్రతి ఒక్కరు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఇవే కాకుండా సమాజంలో ఇంకా కొన్ని చెడు వ్యసనాలు డ్రగ్స్ , గంజాయి ఇలాంటివన్నీ చట్టాలు చేయడం కాదు చట్టాలను కూడా కచ్చితంగా 100 శాతం అమలు చేయాలని, యువతను సమాజాన్ని రక్షిస్తారని తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న బిఆర్ఆర్ ఫౌండేషన్ మంచి కార్యక్రమాలకు మా వంతు మద్దతుగా మేము సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బూడిద నరసింహారెడ్డి, భగీరథ ,సాగర్, మడుపు గోపాల్, దండే నరసింహ యాదవ్, మంగ ,ఐలేష్ ,పో రెడ్డి సురేందర్ రెడ్డి, గౌరిగి రమేష్, చంటి, సామల శ్రీనివాస్ రెడ్డి ,భీమ, అర్జున్ రెడ్డి ,ఓరుగంటి నరసింహ గౌడ్ ,అమీర్, గుడ్డేటి శేఖర్ యాదవ్, ఆర్మీ మోహన్, బోడుసు వెంకటేష్ యాదవ్, వట్టిపెల్లి రాంరెడ్డి ,ఎల్గాపెల్లి మల్లేష్ ,శ్రీనివాస్, బత్తుల వెంకటేష్, నల్లోల బుగ్గ రాములు, వినయ్ ,బుట్టి మహేందర్ ,శ్రీకాంత్, మంత్రి శ్రీనివాస్ ,మేటిల వినయ్, మడుపు వివేకానంద, ఓరుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంతంగాజరుపుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ గ్రామాలకు సంబంధించిన మండప నిర్వహకులు,కాలనీవాసులతో గురువారం అవగాహన, వినాయక నవరాత్రుల సన్నాహక సమావేశం దండేద్కర్ ఫంక్షన్ హాల్ లో మంచాల సీఐ మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు హాజరై మాట్లాడుతూ ముందుగా తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జన తేదీ తదితర పూర్తి సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటో కాల్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకొని, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. చతుర్థి పండుగను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవలు, ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని అన్నారు.నిమజ్జనం సమయంలో పెద్ద పెద్ద వెహికల్స్, కంటైనర్స్ పెట్టరాదని సూచించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమతి కొరకు అప్లికేషన్ ఆన్లైన్ లో సబ్మిట్ చేసి సమాచారం లోకల్ పోలీస్ వారికి ఇవ్వాలని, వివాదాలు ఉన్న, ప్రజలకు ఇబ్బంది కలిగించే స్థలాలలో ఎలాంటి విగ్రహాలు పెట్టరాదని, బలవంతపు చందాలు వసూలు చేయరాదని, నిమజ్జనం సమయంలో చెరువుల దగ్గర ,లేక్స్ దగ్గర నదుల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేయాలని కోరారు. సీఐ మధు మాట్లాడుతూ వృద్ధులకు, చదువుకొనే వారికి ఇబ్బందులు కలుగకుండా తక్కువ శబ్ద కాలుష్యం వచ్చేలా స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం రాత్రి పది గంటల వరకే మాత్రమే స్పీకర్లు ఉపయోగించాలన్నారు. మండపం షెడ్ నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలని, 24 గంటలూ మండపంలో ఓ వలంటీర్‌ను నియమించుకోవాలని, ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ముందస్తుగా రెండు బకెట్ల నీరు ఉంచుకోవాలని, మద్యం తాగకూడదని, అసభ్యకర నృత్యాలు చేయొద్దని, అన్యమతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయొద్దని సూచించారు. మండపాల వద్ద అనుమానిత బ్యాగులు, వస్తువులు, వ్యక్తులు కన్పిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసిపి కేపీవీ రాజు, సీఐ మధు, ఎస్ఐ రామకృష్ణ, ఎస్సై నాగేశ్వరరావు ప్రభుత్వ అధికారులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లె కుమార్



మన సాక్షి గొంతుక/ తోరూర్ ఆగస్టు 21.పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ పార్టీ సంస్థాగతంగా జనగామ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తరుణంలో గురువారం జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ తొర్రూరు పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు పల్లె కుమార్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. పల్లె కుమార్ 2001నుండి ఏబీవీపి కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి,ఏబీవీపి తొర్రూరు పట్టణ ఉపాధ్యక్షులు గా,పట్టణ కార్యదర్శి గా, తొర్రూరు భాగ్ (డివిజన్ )కో కన్వీనర్ గా, కన్వీనర్ గా,ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా, ఏబీవీపి జిల్లా కన్వీనర్ గా భాద్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది.తెలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమం లో ముందుండి పోరాటం సాగించాడు.2014నుండి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,2015నుండి2019వరకు బీజేపీ తొర్రూరు మండల అధ్యక్షులు గా,2019నుండి2025వరకు బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షులుగా భాద్యతలు విజయవంతం నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం క్రృషి చేస్తున్న క్రమంలో బీజేపీ అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించారు.ఈసందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం తో జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు , జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి ,కేవీఎల్ఎన్ రెడ్డి , విద్యాసాగర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు ఆరుట్ల ధశమంత్ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ గారలకు కృతజ్ఞతలు తెలిపారు.



# నేటి నుంచే ఉపాధి పనుల జాతర

## మంచాల ఎంపీడీవో బాలశంకర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:

ఉపాధి హామీ పనుల జాతర 2025నేటి నుండి అనగా 22.08.2025 శుక్రవారం మంచాల మండలములోని అన్ని గ్రామపంచాయతీలలో ఉపాధిహామి, స్వచ్ఛ భారత్, వాటర్ షెడ్, పి ఆర్-ఇంజనీరింగ్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల క్రింద పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవము, నూతన పనులకు భూమి పూజ చేసి ప్రారంభిస్తారని మంచాల మండల ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ నందు గ్రామసభ ఏర్పాటుచేసి పథకము యొక్క లక్ష్యాలను ముఖ్య ఉద్దేశాలను గ్రామసభలో తెలిపి రైతులకు పథకము ద్వారా లబ్ది చేకూర్చబడుని అన్నారు.ఉపాధిహామి పథకములో భాగంగా పశువుల కొట్టాలు, కోళ్ళ షెడ్, మేకల షెడ్, నాడెప్ ఎరువు తయారి గుంతలు, అజోల పెంపకం, కమ్యూనిటీ సోక్ ఫిట్స్, పండ్లతోటల పెంపకము పనులకు సంబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.



# నానో యూరియా పై రైతులకు అవగాహన

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, విద్యాకర్ రెడ్డి సొసైటీలో 167 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేశారు మరో 20 టన్నుల యూరియా సప్లై జరుగుతుంది అని రైతులందరూ సహకరించి యూరియా కొనుగోలు చేయాలి. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం యూరియా కొరత లేదు కావున రైతులందరూ అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలి. అలాగే యూరియాకు బదులు నానో యూరియా మండలంలోని అన్ని షాపులలో అందుబాటులో ఉంది. ఈ నానో యూరియా పంటలపై పిచికారి చేసుకోవలసి బస్తా యూరియా లాగే ఈ నానో యూరియా కూడా అదే స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తుంది. ఒక ఎకరాకి 500 ఎంఎల్ నానో యూరియా సరిపోతుంది. రైతులందరూ సహకరించి నానో యూరియాని వారికి సంబంధించిన వరి పొలం కి కొద్ది మొత్తంలో డెమో పర్పస్ నానో యూరియా వాడి రిజల్ట్స్ చూడగలరు. తోటి రైతులకి కూడా నానో యూరియా గురించి సమాచారం ఇచ్చి ఉపయోగించే విధంగా సహకరించగలరు అన్నారు ఈ కార్యక్రమంలో సీఈవో బాలస్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి స్టాండ్ బహుకరణ...

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్చైర్మన్ పరుపాటిశ్రీనివాస్రెడ్డి ఆధ్వర్యంలో.

మన సాక్షి గొంతుక/ తోరూర్ ఆగస్టు 21.

తొర్రూర్ మండలం నాంచారి మాదుర్ గ్రామంలో స్థానిక అంబేద్కర్ విగ్రహ కమిటీ వినతి మేరకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఐరన్ స్టాండ్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల పాల్గొనే స్వచ్ఛంద సంస్థలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అంబేద్కర్ సంఘాలు ఏ కార్యక్రమం ఏర్పాటు చేసిన నా వంతు సహకారం అందిస్తానాన్ని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి యాకయ్య మాజీ ఎంపీటీసీ కుంభం సుకన్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గుంటుక కుమారస్వామి, నాయకులు ఉపాకర్ రెడ్డి, ఇమ్మడి రమణ, దానం రమేష్, అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు సంకినేని యాకయ్య, చిటుకు ఎల్లయ్య,గిద్ద గండు సైదులు ,అనపర్తి రామచందర్, మంద వెంకన్న ,అంబేద్కర్ కమిటీ చైర్మన్ సంకినేని శ్రీనివాస్ ,ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు రమేష్, ఉపాధ్యక్షులు గిద్దనీరేటి వెంకన్న ,కార్యదర్శి గిద్ద నీరటిజీవన్,గండు వెంకన్న ,గిద్దె పిచ్చి యాకయ్య, ఉడత వెంకన్న , నీరటి ప్రసాద్ , కోలాట బృందం, తదితరు లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి.

## ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు,

మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21





జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ట్రాఫిక్ అవగాహన ప్రతి ఒక్కరికి కల్పిస్తూ..డ్రంక్ అండ్ డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ కంపల్సరీ ప్రతి ఒక్కరికి ఉండాలి అన్నారు. ఈ విషయాన్ని ఎందుకు చెప్తున్నా అంటే!.ప్రజల క్షేమం కొరకై రక్షకబడును డ్రంక్ అండ్ డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ ప్రతి మనిషికి గుండెకాయ లాంటిది అని ఆయన అన్నారు. అలాగే ప్రతి వ్యక్తి వాహనానికి ఇన్సూరెన్స్ కంపల్సరీ మా నిషి బయటకు వస్తే ప్రతి మూమెంట్ పైన సురక్షితంగా ఇంటికి వెళ్లాలంటే తప్పకుండా అన్ని షరతులు వర్తిస్తాయ ని. ఎస్సై బాలచంద్రుడు వాహనదా రులను ఆయన అవగాహన కల్పించారు.



# లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

ఆగస్టు 21 మన సాక్షి గొంతుక ఆత్మకూర్

(ఎం)మండల కేంద్రం జేఏఎస్ ఫంక్షన్ హాల్లో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుందని అన్నారు,ఇప్పటికే గ్యాస్ సబ్సిడీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డ్స్,ఉచిత విద్యుత్,ఇలా ఒకదాని తర్వాత ఒకటి,ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందేలా పని చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి ,ఆర్డీవో కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,మాజీ ఎంపీపీ తండా మంగమ్మ,మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా,ఎమ్మార్వో లావణ్య,ఎంపీడీవో రాములు నాయక్ ,కాంగ్రెస్ మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు,ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



## యాచారంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో పలు గ్రామాలలో గురువారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కునరసింహ,బీసీ సెల్ అధ్యక్షులు తిరుమలేష్, మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్, మేడిపల్లి మాజీ ఎంపీటీసీ మోటె శ్రీశైలం, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల భాస్కర్ ,యూత్ కాంగ్రెస్ యాచారం మండల అధ్యక్షులు పాశం జయప్రకాష్ ,తక్కలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధ్యల వెంకటేష్ , నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం,కంబాలపల్లి బుచ్చయ్య, కంబాలపలి ముత్యాలు, మస్కు సిద్దు వివిధ గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## ఉల్లాస్ యాప్ లో నమోదైన వాలంటీర్లకు శిక్షణ

## జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి:మంచిర్యాల,ఆగస్టు 21.

నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందులో నమోదు చేయబడిన వాలంటీర్లకు త్వరలో శిక్షణ అందించి చదువు నేర్పే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సెర్ప్ జిల్లా స్థాయి స్త్రీ నిధి సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సాంఘిక సంక్షేమ అధికారి దుర్గాప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ... నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒకరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిరక్షరాస్యులైన వారి వివరాలతో పాటు వాలంటీర్ల వివరాలను ఉల్లాస్ యాప్ లో నమోదు చేయడం జరిగిందని, త్వరలో వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి చదువు నేర్పే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఉల్లాస్- నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతోపాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించి వారిని టాస్ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ లో నమోదు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, స్త్రీనిధి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెర్ల రోడ్డు నుండి ఆత్మకూర్ వరకు బిటి రోడ్డు మరమత్తులు చేపట్టాలి

ఆగస్టు 21 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండలం పల్లేర్ల గ్రామంలో సిపిఎం పోరుబాట నిర్వహిస్తున్నది పల్లెర్ల ఎక్స్ రోడ్డు నుంచి పర్లెల్ల గ్రామం నుండి ఆత్మకూరు వరకు ఉన్న బీటీ రోడ్డు అద్వాన స్థితిలో ఉన్నది దానివల్ల ప్రయాణం అస్తవ్యస్తంగా సాగుతున్నది ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఆత్మకూరు మండలానికి పోయే ప్రధానమైన రోడ్డు వందలాదిమంది పోయే రోడ్డు దశాబ్దాల తరబడి ఈ రోడ్డు ఈ వర్షాకాలంలో గుంతలు పడి వాహనాదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు, ప్రభుత్వము తక్షణమే నిధులు కేటాయించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి డిమాండ్ చేస్తున్నాం,ఆలేరు నియోజవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మీరు ఒక్క సరి ఈ రోడ్ వెంట ప్రయాణం చేయాలి,ఇక్కడికి వచ్చి రోడ్డు పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము,ఈ రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం,

ఈ నెల 28,29,30తేదీన ఈ అంశంపై తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించబోతున్నం... ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి వేముల బిక్షం,గ్రామ కార్యదర్శి గునబాయిన స్వామి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి నాయిని రాం రెడ్డి, సంగపక స్వామి ,ఎండీ హమీద్,లోడి గోపాల్ ,నాయిని కృష్ణ రెడ్డి ,నాయిని యది రెడ్డి కొమ్ము ఎల్లయ్య,స్వామి తదితరుల పాల్గొన్నారు,



## నీభక్తులను చల్లంగాచూడుతల్లిబండ వేణుకురుమ

కోలాన్ గూడా గ్రామంలో.. కురుమ సంఘం

అధ్యక్షుడు బండ వేణు ఆధ్వర్యంలో.. బోనాలు

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కొలన్ గుడా గ్రామంలో.. కురుమ సంఘం అధ్యక్షులు బండ వేణు మాట్లాడుతూ.... గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం జరిగింది పోచమ్మ తల్లి మరియు మార్గమ్మ తల్లికి బోనాలు ఘనంగా గ్రామ ప్రజలందరూ సమర్పించుకోవడం జరిగింది గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరూ పైన ఉండాలని కుర్మా సంఘం అధ్యక్షుడు బండ వేణు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. బండ రాజు. బండ మహేష్ రాసుల, శ్రీశైలం, గౌర బీరప్ప, శ్రీశైలం, శేకర్., శ్రీకాంత్ ,%o% సోమ, రాజు, సోమ, జగన్, పోతురాజ్ ప్రశాంత్ గౌడ్, పోతురాజు శేకర్గోరికెళ్ళ బీరప్ప గౌడ్,గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆగస్టు 21 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(యం)మండలం కూరేళ్ల గ్రామానికి చెందిన బోయిని నాగరాజు రెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ జరిగి ఐసీయూ లో చికిత్స పొందుతున్న వారిని కూరేళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు,అనంతరం వారి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 10,000/- రూపాయలు అలాగే మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000/- ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించటం జరిగింది, ఈ కార్యక్రమంలో బిఅరెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్,సెక్రటరీ గడ్డం అశోక్,బిఅరెస్ నాయకులు భాషబోయిన నరేష్ యాదవ్,బూర్గు భాషయ్య,బీజేపీ నాయకులు బూర్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,




## ఘనంగా మండలంలో బోనాల పండుగ టీషర్టు పంపిణీ చేసిన ప్రజా సేవకుడు పగడాల సైదన్న



మనస్సాక్షి ప్రతినిధి తిరుమలగిరి మండలం మామిడి ఏడుకొండలు

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జరిగినటువంటి బోనాల పండుగలో భాగంగా ప్రజా సేవకుడు అయినటువంటి పగడాల సైదన్న గ్రామంలో ఉన్నటువంటి యువకులకు పెద్దలకు అనేక మందికి ఒక 80 టీషర్లు పంచడం జరిగింది ఊరు మీద మమకారంతో నేను పుట్టి పెరిగిన ఊరికి నా వంతుగా ఏదో ఒక సాయం చేయాలని ఉద్దేశంతో ప్రజాసేవలో అనేక విషయాలలో పాల్గొంటున్న పగడాల సైదన్న పేదవారి పెళ్లిళ్లకు గాని చనిపోయిన వారిగాన్ని అదేవిధంగా ఫంక్షన్ చేసుకుంటున్న వారికి కానీ అంతేకాకుండా చదువుకుంటున్న విద్యార్థులకు క్రీడాకారులకు తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తూ పేద ప్రజలను ఆదుకుంటూ ప్రజాసేవలో పాల్గొంటున్నాడు ఆపదంటే నేనున్నా అంటు కుల మత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ అందుబాటులో ఉంటున్నాడు అతనికి ఊరు వారు కృతజ్ఞతలు తెలిపారు






## నందివనపర్తిలో అంగరంగా వైభవంగా పోచమ్మ బోనాలు

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, నంది వనపర్తి మాజీ సర్పంచ్ లు డాక్టర్ రాజు నాయక్, కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి,బి.ఎన్.రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి,హాజరైనారు. ఈ తెల్లవారుజామున అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి.. తొలి బోనం సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య విన్యాసాలు, నృత్యాలతో తిరుగుతూ ఊరేగించారు. విన్యాసాల మధ్య యువకుల కేరింతలతో బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా ముస్తాబైన మహిళలు నెత్తిన బోనాలతో బాజభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం వేలాదిగా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురిపించి పంటలు బాగా పండించేలా చూడాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. అంటువ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ సాధించేందుకు అన్ని బీసీ సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించాలి...

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక ఆగస్టు 21హైదరాబాద్ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ ఉద్యమ సంస్థలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం నాడు ఆయన మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో బీసీ హక్కు ప్రసాదరావుది రాష్ట్ర కోశాధికారి వనం సత్యనారాయణ, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చిలకరాజు శ్రీను బాతరాజు నరసింహతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీ ఉద్యమాలను మరింత ఉధృతంగా నిర్వహించలేకపోతే బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించే పరిస్థితి కనిపిస్తుందని, అదే జరిగితే బీసీలు మరో 10 సంవత్సరాలు వెనుకబాటు తనానికి గురవుతారని, వేరువేరు దారుల్లో నడుస్తున్నదీసి ఉద్యమాలను బుజ్జా పార్టీలు మాయమాటలు చెప్పి వారి వెనక తిప్పుకుంటూ బీసీ ఉద్యమాన్ని నీరు గార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారి వలలో పడవద్దని పలు బీసీ సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారుతెలంగాణ రాష్ట్రంలో ఒక బీసీ సంఘం నేతలు తమలో చేర్చుకొని అతనితో దొంగ సత్యాగ్రహ దీక్షలు చేయిస్తున్నారని బిసి రిజర్వేషన్ బిల్లు షెడ్యూల్ 9 లో చేర్చాల్సిన వాళ్లే, సత్యాగ్రహ దీక్షలు చేపట్టడం హాస్యాస్పదమని, అందువల్ల రాష్ట్రంలో వివిధ రూపాల్లో వివిధ సంస్థలకు నాయకత్వం వహిస్తూ బీసీ ఉద్యోగాలు నడిపిస్తున్న బీసీ నాయకులంతా ఐక్యమై బీసీ జేఏసీగా ఏర్పడి కాంగ్రెస్ బిజెపిలు రెండు కూడా బీసీలకు న్యాయం చేసే వరకు వారిపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ సాధించుకోవాలని అలాగే కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధించుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.



## శివాజీ నగర్ బట్టల షాప్ ప్రారంభోత్సవం మనాలి ఠాగూర్జి

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//

గోదావరిఖనికార్పొరేషన్ ఏరియా.శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ నగర్ బట్టల దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై, దుకాణాలను ప్రారంభించి పరిశీలించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మనాలి ఠాకూర్ నూతన వస్త్రం కొనుగోలు చేసింది చేసి వ్యాపార రంగానికి శుభారంభం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువ మకులకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇటువంటి చిన్న, మధ్య స్థాయి వ్యాపారాలు సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు స్థానిక ప్రముఖులు, వ్యాపారులు మరియు ప్రజలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



## పోచమ్మ దేవాలయా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న  చెరుకు శ్రీనివాస్ రెడ్డి

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు  21చేగుంట మండల్ కసన్ పల్లి గ్రామంలో ఉన్న పోచమ్మ  తల్లి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న  దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, గ్రామంలో నూతనంగా నిర్మించిన పది లక్షల సిసి రోడ్లు పనులను, ఇందిరమ్మ ఇళ్ళను, పరిశీలించి, లబ్ధిదాలతో మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో సోలిపేట ప్రసాద్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సాముద్దీన్, గ్రామ అధ్యక్షులు నరసింహారెడ్డి, డాక్టర్ బాలరాజ్, మాజీ సర్పంచ్ స్వామి, నాగులు, వెంగల్ రావు, బాల్ రెడ్డి, పబ్బ శ్రీనివాస్, అంజా గౌడ్, నగేష్ గుప్తా, నదీమ్, తదితరులు పాల్గొన్నారు,

## ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా భవనాలను కూల్చివేయడం చట్ట వ్యతిరేకం



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియాఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా వ్యాపారులకు సంబంధించిన భారీ షాపింగ్ భవనాలను కూల్చివేయడం చట్ట వ్యతిరేక చర్యలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో అక్రమ నిర్మాణాల పేరిట గత రెండు రోజుల నుంచి వ్యాపార సంస్థలకు సంబంధించిన బిల్డింగ్ లను రామగుండం కార్పొరేషన్ అధికారులు కూల్చివేస్తున్నారు. కూల్చివేతలు జరుగుతున్న ఈ ప్రాంతాన్ని బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి, వ్యాపారులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అనాలోచిత నిర్ణయం వల్ల వేలాది మంది వ్యాపారులు ఉపాధి కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా భారీ యంత్రాలతో బిల్డింగ్ లను నేలమట్టం చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఎవరైనా అడ్డుపడితే పోలీసులతో భయపెట్టిస్తున్నారని పేర్కొన్నారు. కనీసం వ్యాపారులు తమ సామాగ్రిని తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా ఎమ్మెల్యే ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నాడని చీదరించుకున్నారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలో అందులో ఉన్న సామాగ్రిని తరలించే క్రమంలో వారికి గాయాలైతే, నష్టం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. భవిష్యత్తులో ప్రజలు ఇచ్చే తీర్పుతో ఎమ్మెల్యే ఇక్కడి నుంచి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## 10 కోట్ల 27 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారంయాచారం మండలం పరిధిలోని కురుమిద్ద,తాటిపర్తి, గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా ఈ రెండు గ్రామాలలో  గ్రామాల్లో దాదాపుగా 10 కోట్ల 27 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసే, తాటిపర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం బీసీ భవనము సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ లాంటి పలు డెవలప్మెంట్ కార్యక్రమాలు తాడిపత్రిలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కురుమిద్ద గ్రామంలో కూడా సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. యాచారం మండలంలో ప్రతి గ్రామానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ,పథకాలు అన్నిటిని ప్రజలకు అందే,విధంగా చూస్తానని అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ  మండల అధ్యక్షులు మస్కు నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, యాచారం సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, తాటిపర్తి మాజీ సర్పంచ్ దూస రమేష్, కురిమిద్ద గ్రామా మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్  జోసెఫ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు  కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య వాసవి నూతన భవన ప్రారంభోత్సవంలో, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మండల ఆర్యవైశ్య నాయకులతో కలిసి  యజ్ఞ హోమం లో పాల్గొని పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడబిడ్డ ను ఆశీర్వదించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని ఆమె అన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా గ్రామస్థాయిలో సర్పంచ్ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో జడ్పీ చైర్మన్ వరకు ఎదిగితే రాజకీయ పార్టీలందరూ ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందన్నారు.పదవుల కోసం పాకులాడకుండా సమాజంలో గుర్తింపు జరిగే పనులు చేస్తే, సమాజం మనల్ని గుర్తిస్తుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులు వ్యాపారం పైనే ఆధారపడి జీవించేవారని కాలక్రమమైన రాజకీయంగా కూడా ఆర్యవైశు ్యలు ఎదగడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్యవైశ్య సమస్యలన్నిటిని ఏ ప్రాంతంలో వారికి ఏమి అవసరం అనేది వివరాలు సేకరించడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఆర్యవైశ్యుల్లో ఉన్నా పేదవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కాల్వ సుజాత అన్నారు. రాష్ట్రం లో ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, నామినేటెడ్ పదవులు ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో  పట్టణ అధ్యక్షులు జిల్లా రాజేశ్వర్, మండల అధ్యక్షులు కొత్తపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శి సిరిపురం రాజేశం, గౌరవ అధ్యక్షులు పిన్న ఉపేందర్, ముఖ్య సలహాదారు కొత్తపల్లి కాశీపతి, ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, ఆముదల మల్లారెడ్డి, బాలకిషన్,  ఇజ్జగిరి రాములు ,మట్టి బాలరాజు ,ఏళ్ల చంద్రారెడ్డి,పులిగిల్ల కనకయ్య, సూత్రపు రామకృష్ణ, కొత్తపల్లి ప్రవీణ్, అఖిల్ మాల, కొండా హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని/ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ఈనెల 24 వ తేది చొప్పదండి శాసనసభ నియోజకవర్గంలో గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామం నుండి కుర్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు  పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర ఉంటుందఈ జనిత పాదయాత్ర ప్రతి జిల్లాలో ఒక నియోజకవర్గంలో మొదట దశలో జరుగుతుందిఉమ్మడి జిల్లా కార్యక్రమంగా తీసుకొని ఈ పాదయాత్ర  విజయవంతం చేయాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు,అనుబంధ సంఘాలకు ,పార్టీ అభిమానులకు  విజ్ఞప్తి చేస్తున్నజనహిత పాదయాత్ర ద్వారా 19 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు  ప్రజలతో చర్చిస్తూ వారికి అందుతున్న దానిపై ఆరా తీస్తూ,వారి కష్టాలు తెలుసుకుంటూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు  పార్టీ పక్షాన వారికి అండగా ఉంటూ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి  సహాయ సహకారాలతో ఈ యాత్ర కొనసాగుతుందిచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోఆర్డినేట్ చేస్తున్నారు.. మీనాక్షి నటరాజన్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర  మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమన్వయం చేస్తున్నారుమేము ముగ్గురు మంత్రులం,ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యేలు,పార్లమెంట్ పోటీ చేసిన అభ్యర్థి,నియోజకవర్గ ఇంచార్జి లు, కార్పొరేషన్ చైర్మన్ లు , ముఖ్య నేతలు పాల్గొంటారు24 వ తేది సాయంత్ర పాదయాత్ర తరువాత గంగాధర లో బస ఉంటుంది25 వ తేది ఉదయం ప్రభుత్వ పాఠశాలలో శ్రమ దానం ,మొక్కలు నాటే కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మీనాక్షి నటరాజన్ పాల్గొంటారు.కరీంనగర్ జిల్లా మహిళా సంఘాలకు పెట్టింది పేరు.. వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్సుల యజమానులు, సోలార్ యజమానులు, ఇందిరా క్యాంటీన్ యజమానులుగా ఉన్న మహిళలతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ఇంటరాక్షన్ ఉంటుందితరువాత జిల్లా ముఖ్య కార్యకర్తలతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మీనాక్షి నటరాజన్ ఇష్టాగోష్టి తో మాట్లాడతారు..24 సాయంత్రం జరిగే ఈ కార్యక్రమాన్ని  రాజేందర్ రావు,పద్మాకర్ రెడ్డి ,అంజన్ కుమార్ భాస్కర్ రెడ్డి ,అనుబంధ సంఘాల నేతలు సమన్వయం చేస్తారు..

## ‘మార్వాడీ గోబ్యాక్’ జాతి సమస్య కాదు, దోపిడీ సమస్య!

మన //సాక్షి //గొంతుక //గోదావరిఖని//రాష్ట్రం పదిహేను రోజులుగా ‘మార్వాడీ గో బ్యాక్’ నినాదంతో అట్టుడుకుతున్నది. ఇందులో ‘మార్వాడీ’ అనే మాట రాజస్థాన్ లోని మార్వార్ ప్రాంతం నుంచి వచ్చినవారు అని మాత్రమే కాదు. రాజస్థాన్ లోని ఇతర ప్రాంతాల నుంచీ, గుజరాత్ నుంచీ, మొత్తంగా ఉత్తరాది నుంచీ తెలంగాణకు చేరి, ప్రధానంగా వ్యాపార రంగంలో ఉన్న అనేక మంది ఈ నినాదానికి లక్ష్యం. ఆ రకంగా “మార్వాడీ” అనేది సర్వనామం. కొంత కాలంగా ఇటువంటి వ్యాపార వర్గాలు తెలంగాణలో కేవలం ఆర్థిక, వ్యాపార రంగాలకు మాత్రమే పరిమితం కాకుండా, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలను కూడా ఆక్రమిస్తుండడం ప్రస్తుత ఆగ్రహానికి కారణం. వారివల్ల తమ వ్యాపార, ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని మొదట తెలంగాణ వ్యాపార వర్గాలలో మొదలయిన ఆందోళన, క్రమంగా వారి సామాజిక, సాంస్కృతిక, రాజకీయ విస్తరణ వల్ల అన్ని వర్గాలలోకీ ప్రవహించింది. ముఖ్యంగా తెలంగాణ అస్తిత్వ పోరాటంలో పాల్గొన్న అనేక సమూహాలు ఈ ఆగ్రహంలో ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. ఉత్తరాది ఆధిపత్యం గురించి, ద్రావిడ అస్తిత్వ ఆత్మాభిమానం గురించి ఎప్పటినుంచో మాట్లాడుతున్న విడుతలై చిరుతైగల్ కచ్చి (విసికె) కూడా ఈ ఉద్యమంలో ఉన్నది. క్రమంగా ఈ ఉద్యమం విస్తరిస్తున్నది.

ఈ నినాదం తెలంగాణలో రాజకీయ విభజనను కూడా పైకి తెచ్చి, తెలంగాణ బిడ్డలలోనే కొందరు, ముఖ్యంగా సంఘ్ పరివార్ భావజాలంలో ఉన్నవారు, ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు ఈ నినాదాన్ని వ్యతిరేకిస్తూ “మార్వాడీల” తరఫున వకాల్తా తీసుకోవడం కూడా మొదలయింది. మార్వాడీ సంఘాల పెద్దలు కూడా రంగంలోకి దిగి తెలంగాణ ప్రజలకు తమలా కష్టపడే తత్వం లేదనీ, వెయ్యి రెండు వేలు సంపాదించినా తాగి పడుకుంటారనీ అవమానకరంగా మాట్లాడుతున్నారు. కొందరు మరింత ముందుకు వెళ్లి మార్వాడీ గో బ్యాక్ ఉద్యమ నాయకుల మీద బూతుల ప్రయోగం కూడా చేస్తున్నారు. తెలంగాణ గౌపుత్ర సంఘం అనే విచిత్రమైన పేరు గల ఒక మార్వాడీ వ్యాపారి, ఇటువంటి బూతులతో పాటు, “అందరికీ మేం ఫండ్ ఇస్తాం” అని డబ్బు పొగరు కూడా వినిపించాడు. మార్వాడీలు మాత్రమే దోపిడీ చేస్తున్నారా, బహుళజాతి సంస్థల దోపిడీ కనబడడం లేదా అని మరికొందరు పోటీ పెట్టి అసలు సమస్యను తక్కువ చేస్తున్నారు. దేశ పౌరులు ఎవరైనా ఎక్కడికైనా వెళ్లి ఉండవచ్చునని చెప్పే రాజ్యాంగం అమలయ్యే చోట అటువంటి “విభజన నినాదాలు” ఇవ్వవచ్చునా అని ప్రశ్నిస్తున్నారు. ఎవరో ఒకరిద్దరు చేసిన తప్పుకు జాతినంతటినీ బాధ్యురాలిని చేసి ఆ జాతికి వ్యతిరేకంగా తెలంగాణ జాతిని రెచ్చగొట్టవచ్చునా అని కూడా కొందరు అడుగుతున్నారు. మొన్నటిదాకా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఉండి, భాష ఒకటే అయినప్పటికీ ‘ఆంధ్రా గోబ్యాక్’ అని నినాదం ఇచ్చినవాళ్లలో కూడా కొందరు ఈ ‘మార్వాడీ గోబ్యాక్’ నినాదాన్ని తప్పు పడుతున్నారు.